This Question Paper contains 4 Printed Pages.

**New Pattern**

# 16T(A)

## MATHEMATICS, Paper - II

*(Telugu version)*

**(Parts A and B)**

***Time : 2 hrs. 45 min.]*** ***[Maximum Marks : 40***

సూచనలు :

1. అన్ని ప్రశ్నలను శ్రద్ధగా చదవండి. మొదటి 15 ని॥ ప్రశ్నపత్రం చదవడానికి, మిగిలిన 2.30 ని॥ సమాధానాలు రాయడానికి కేటాయించాలి.
2. **Part - A** లోని ప్రశ్నలకు సమాధానములను మీకివ్వబడిన సమాధాన పత్రంలోనే వ్రాయుము.
3. **Part - A** లో **3** సెక్షన్లు కలవు.
4. అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.
5. ప్రతి సమాధానమును చక్కగా, స్పష్టంగా కనబడే విధంగా వ్రాయుము.
6. Section - III నందు ప్రశ్నలకు అంతర్గత ఎంపిక కలదు.

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 30***

### SECTION - I

*(Marks : 4×1=4)*

సూచనలు :

*(i)* అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

*(ii)* ప్రతి ప్రశ్నకు **1** మార్కు.

1. (2, 0) మరియు (0, 2) బిందువులను కలుపు రేఖాఖండాన్ని 1 : 1 నిష్పత్తిలో విభజించే బిందువు నిరూపకాలు కనుగొనండి.

2. 'O' కేంద్రంగా గల వృత్తానికి, బాహ్య బిందువు P నుండి గీసిన స్పర్శరేఖ PQ , వృత్తాన్ని Q వద్ద తాకుచున్నది. వృత్త వ్యాసార్థం 9 cm మరియు PQ = 12 cm అయిన వృత్త కేంద్రం నుండి P ఎంత దూరంలో ఉన్నది?

3. $2\sin x = \sqrt{3}$ అయినచో $x$ విలువెంత?

4. నీవు వ్రాయు ఒక పరీక్షలో 40 ఆబ్జెక్టివ్ ప్రశ్నలున్నాయి. ప్రతీ ప్రశ్నకూ 1 మార్కు. ఆ పరీక్షలో నీవు సాధించు మార్కులు "5 యొక్క గుణిజం" కావలెనంటే దాని సంభావ్యత ఎంత?

## SECTION - II
*(Marks : 5×2=10)*

సూచనలు :

(i) అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

(ii) ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

5. (7, 2), (5, 1) మరియు (3, $k$) బిందువులు సరేఖీయాలైతే $k$ విలువెంత?

6. $\tan(A - B) = \frac{1}{\sqrt{3}}$ మరియు $\sin A = \frac{\sqrt{3}}{2}$ అయినచో $\angle B$ మరియు $\cos B$ ల విలువలు కనుగొనండి. ($A, B < 90°$)

7. ఈ క్రింది వాటికి రెండు వేరు వేరు ఉదాహరణ లివ్వండి.

(i) సరూప పటాలు

(ii) సరూప పటాలు కానివి

8. ఒక పెట్టెలో 1 నుండి 5 వరకు అంకెలు వ్రాయబడిన 5 కార్డులున్నాయి. వాటి నుండి ఏవైనా 2 కార్డులు తీసినచో, ఏర్పడే అనుకూల పర్యవసానాలు అన్నీ వ్రాసి, ఆ 2 కార్డులపై సరి సంఖ్యలుండే సంభావ్యత కనుగొనండి.

9. ఒక టవర్ ఎత్తు $100\sqrt{3}$ మీటర్లు. దాని పాదం నుండి 100 మీటర్ల దూరంలో గల ఒక బిందువు నుండి ఆ టవర్ పై భాగాన్ని చూడాలంటే ఎంత ఊర్ధ్వ కోణంతో చూడాలో కనుగొనండి.

## SECTION - III
*(Marks : 4×4=16)*

సూచనలు : (i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

(ii) ప్రతి ప్రశ్న నుండి అంతర్గత ఎంపిక ద్వారా ఒక ప్రశ్నను ఎంచుకొనుము.

(iii) ప్రతి ప్రశ్నకు **4** మార్కులు.

10. (a) భూమితో 30° ల ఊర్ధ్వకోణం చేస్తూ 18 మీటర్ల పొడవు గల ఒక తీగ, ఒక విద్యుత్ స్థంభం పై భాగానికి కట్టబడి ఉన్నది. తీగ పొడవు చాలా ఎక్కువగా ఉన్న కారణంగా, తీగలో కొంత భాగం కత్తిరించి, మిగిలిన దానిని భూమితో 60° ఊర్ధ్వ కోణం చేయునట్లు అమర్చారు. అయిన, తీగలో ఎంత పొడవు భాగాన్ని కత్తిరించారో కనుగొనండి.

లేదా

లేదా

(b) ఒక కర్మాగారంలో 50 మంది కార్మికుల దినసరి భత్యం వివరాలు క్రింది పౌనఃపున్య విభాజన పట్టికలో ఇవ్వబడినవి. తగు పద్ధతిని ఎంచుకొని, ఆ కర్మాగారంలో కార్మికుల సగటు భత్యమును కనుగొనండి.

| దినసరి భత్యం (రూ.) | 200-250 | 250-300 | 300-350 | 350-400 | 400-450 |
|---|---|---|---|---|---|
| కార్మికుల సంఖ్య | 12 | 14 | 8 | 6 | 10 |

**11.** (a) $(\sin\theta - \operatorname{cosec}\theta)^2 + (\cos\theta - \sec\theta)^2 = \cot^2\theta + \tan^2\theta - 1$ అని నిరూపించండి.

లేదా

(b) (3, 0), (6, 4) మరియు (– 1, 3) బిందువులు లంబకోణ సమద్విబాహు త్రిభుజ శీర్షాలు అవుతాయో లేదో సరిచూడండి. త్రిభుజ వైశాల్యం కూడా కనుగొనండి.

**12.** (a) 10 సెం.మీ. వ్యాసార్థముగా గల వృత్తములో ఒక జ్యా కేంద్రం వద్ద లంబకోణాన్ని ఏర్పరిస్తే, క్రింద ఇవ్వబడిన వృత్తఖండాల వైశాల్యాలను కనుగొనుము. ($\pi = 3.14$ తీసుకోండి.)

(i) అల్ప వృత్త ఖండము

(ii) అధిక వృత్త ఖండము

లేదా

(b) ఒక పేక ముక్కల కట్ట నుండి ఏస్, రాజు మరియు 10 సంఖ్య గల 3 కళావరు ముక్కలను బయటకు తీసి, మిగిలిన వాటిని బాగా కలిపి, వాటి నుండి ఒక పేక ముక్కను తీసినచో అది

(i) కళావరు అగుటకు,

(ii) ఏస్ అగుటకు,

(iii) డైమండ్ రాజు అగుటకు,

(iv) కళావరు 5 అగుటకు సంభావ్యత కనుగొనండి.

13. *(a)* 3 సెం.మీ. వ్యాసార్థం గల వృత్తాన్ని గీయండి. దాని కేంద్రం నుండి 5 సెం.మీ. దూరంలో 'P' అనే బిందువును గుర్తించి, P నుండి వృత్తానికి 2 స్పర్శరేఖలు గీయండి.

లేదా

*(b)* క్రింది దత్తాంశానికి "అవరోహణ సంచిత పౌనఃపున్య వక్రం" గీయండి.

| తరగతులు | 0-10 | 10-20 | 20-30 | 30-40 | 40-50 | 50-60 | 60-70 |
|---|---|---|---|---|---|---|---|
| పౌనఃపున్యం | 4 | 4 | 8 | 10 | 12 | 8 | 4 |

This Question Paper contains 4 Printed Pages.

**New Pattern**

# 16T(B)

## MATHEMATICS, Paper - II

*(Telugu version)*

**(Parts A and B)**

***Time : 2 hrs. 45 min.]*** ***[Maximum Marks : 40***

సూచన : ***Part-B*** కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నాపత్రంలోనే రాసి, ***Part-A*** సమాధాన పత్రానికి జతచేసి ఇవ్వవలెను.

---

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 10***

సూచనలు :

*(i)* ప్రతి ప్రశ్నకు 4 సమాధానములు కలవు. సరియైన సమాధానమును ఎంపిక చేసి, దానికి సంబంధించిన అక్షరాన్ని (A, B, C లేదా D) ఆ ప్రశ్నలకెదురుగా ఇయ్యబడిన బ్రాకెట్లలో రాయండి.

*(ii)* కొట్టివేతలు, దిద్దివేతలు ఉన్నచో మూల్యాంకనము చేయబడవు.

*(iii)* అన్ని ప్రశ్నలకు మార్కులు సమానము.

### SECTION - IV

*(Marks : 20 × ½ = 10)*

సూచనలు :

*(i)* అన్ని ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

*(ii)* ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు.

**14.** (3, 2), (– 6, $y$) మరియు (3, – 2) శీర్షాలుగా గల త్రిభుజానికి ఆది బిందువు గురుత్వ కేంద్రం అయినచో $y$ విలువ = ..... [ ]

(A) 0 (B) 3

(C) 2 (D) 6

15. రెండు సరూప త్రిభుజాల వైశాల్యాలు 100 చ. సెం.మీ., 64 చ. సెం.మీ. వాటిలో పెద్ద త్రిభుజ మధ్యగతం పొడవు 10 సెం.మీ. అయితే చిన్న త్రిభుజ మధ్యగతం పొడవు [ ]

(A) 10 సెం.మీ. (B) 6 సెం.మీ.

(C) 4 సెం.మీ. (D) 8 సెం.మీ.

16. $\sin x = \frac{5}{7}$, అయిన $\operatorname{cosec} x =$ ......... [ ]

(A) $\frac{5}{7}$ (B) $\frac{7}{5}$

(C) $\frac{2}{5}$ (D) $\frac{2}{7}$

17. $\angle A = 75°$, $\angle B = 30°$, అయిన $\tan(A-B) =$ ........ [ ]

(A) $\sqrt{3}$ (B) $\frac{1}{\sqrt{3}}$

(C) 1 (D) $\frac{1}{\sqrt{2}}$

18. $P(E) = 0.26$, అయిన $P(\overline{E}) =$ ........ [ ]

(A) 0.74 (B) 0

(C) 0.26 (D) 1

19. 2, 3, 4, 5, 6, 7 ల మధ్యగతం ....... [ ]

(A) 2 (B) 5.5

(C) 5 (D) 4.5

20. క్రింది వానిలో X- అక్షంపై ఉండని బిందువు [ ]

(A) (– 2, 0) (B) (0, 2)

(C) (2, 0) (D) (4, 0)

21. 'O' కేంద్రంగా గల వృత్త వ్యాసార్థం 5 సెం.మీ. P అనే బిందువు వృత్త కేంద్రం నుండి 3 సెం.మీ. దూరంలో ఉంది. అయినచో P నుండి వృత్తానికి గీయగల స్పర్శరేఖల సంఖ్య ...... [ ]

(A) 1 (B) 2

(C) 0 (D) 3

22. $\sec\theta + \tan\theta = \frac{1}{3}$ అయిన $\sec\theta - \tan\theta =$ .......... [ ]

(A) 3 (B) $\frac{1}{3}$

(C) 1 (D) 0

23. ఒక పాచిక దొర్లించినపుడు 7 వచ్చే సంభావ్యత ..... [ ]

(A) $\frac{1}{6}$ (B) $\frac{1}{7}$

(C) $\frac{6}{7}$ (D) 0

24. పోటీ చేసిన ముగ్గురి నుండి మీ తరగతి లీడరుగా ఒకరిని ఎన్నుకొనుటకు మీరు ఎంచుకోదగిన విలువ ...... [ ]

(A) సగటు (B) బాహుళకం

(C) మధ్యగతం (D) వ్యాప్తి

25. హెరాన్ సూత్రం, త్రిభుజ వైశాల్యం = $\sqrt{s(s-a)(s-b)(s-c)}$ లో $s$ అనేది త్రిభుజం యొక్క ....... [ ]

(A) చుట్టుకొలత (B) ఎత్తు

(C) చుట్టుకొలతలో సగం (D) ఏదీకాదు

26. ఒక గడియారంలో 20 నిమిషాల వ్యవధిలో నిమిషాల ముల్లు చేయు కోణం [ ]

(A) 120° (B) 20°

(C) 360° (D) 90°

27. క్రింది వానిలో సమసంభవ ఘటనలు కలిగిన ప్రయోగాలేవి? [ ]

(1) పాచిక దొర్లించినపుడు 1, 2, 3, 4, 5, 6 లలో ఒక అంకె వచ్చుట.

(2) ఒక ఆటలో గెలుపు లేదా ఓటమి.

(3) నాణెం ఎగురవేసినపుడు బొమ్మ లేదా బొరుసు పడుట.

(A) 1, 2 (B) 2, 3

(C) 1, 3 (D) అన్నీ

**28.** ఆంగ్ల అక్షరమాలలోని ఒక అక్షరాన్ని ఎంచుకొనినపుడు సంభావ్యత $\frac{5}{26}$ అయినచో ఆ అక్షరం క్రింది వానిలో ఏది కావచ్చును? [ ]

(A) హల్లు (consonant) (B) అచ్చు (vowel)


(C) ఏదైనా కావచ్చు (D) ఏదీ కాదు

**29.** $\Delta PQR \sim \Delta XYZ$ మరియు $\angle X = 30°$, $\angle Q = 50°$, అయిన $\angle Z$ = ....... [ ]

(A) 100° (B) $\angle R$

(C) A, B లు రెండూ (D) చెప్పలేము

**30.** ఇచ్చిన పటం నుండి $x$ = ........... [ ]




(A) 3 (B) 2


(C) 5 (D) 1

**31.** క్రింది వానిలో X అక్షం మరియు సరళరేఖ $y = x + 5$ ల ఖండన బిందువు [ ]

(A) (0, 5) (B) (5, 0)

(C) (0, – 5) (D) (–5, 0)


**32.** ప్రక్కన ఇవ్వబడిన పటం నుండి నిచ్చెన పొడవు = ......... [ ]




(A) 5 m (B) 10 m

(C) 20 m (D) 2.5 m

**33.** ఇచ్చిన ఓజివ్ వక్రాల రేఖాచిత్రం నుండి మధ్యగతం విలువ ....... [ ]




(A) 15

(B) 10

(C) 40

(D) 20